ఓటర్లే దేశానికి దిక్సూచి

- కలెక్టర్ బదావత్ సంతోష్
- ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

నాగర్‌కర్నూల్, జనవరి 25 : అర్హత కలిగిన ప్రతిఒక్కరూ ఓటుహక్కును కలిగి ఉండాలని కలెక్టర్ సంతోష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో జెడ్పీ మైదానంలో, కలెక్టరేట్ సమావేశ మందిరంలో 15వ జాతీయఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీని కలెక్టర్‌జెండా ఊపి ప్రారంభించగా, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవసహాయం పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఓటును వినియోగించుకోవాలన్నారు. అందరిచేత ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ర్యాలీ పట్టణంలోని రహదారుల గుండా అంబేద్కర్ చౌరస్తా వరకు ప్లకార్డులు పట్టుకొని విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. అదేవిధంగా కలెక్టరేట్‌లో ఓటరు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఏవో చంద్రశేఖర్, డీఆర్‌డీఏ ఓబులేసు ఎస్‌డీసీ అరుణరెడ్డి పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్‌లో ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్,ఎస్పీ, అధికారులు

యువత ఓటుహక్కును కలిగి ఉండాలి

ఉప్పునుంతల, జనవరి 25 : అర్హతఉన్న యువతీ, యువకులు తప్పనిసరిగా ఓటుహక్కును నమోదు చేసుకొని ఎన్నికల సమయంలో వినియోగించుకోవాలని తాసీల్దార్ ప్రమీల అన్నారు. కార్యక్రమంలో డీటీ కేశవ్, ఆర్ఐ సుజాత, బలరాం తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వజ్రాయుధం వంటిది

కల్వకుర్తి రూరల్, జనవరి 25 : ప్రజాస్వామ్య విధానంలో ఓటు హక్కు వజ్రాయుధంలాంటిదని యువతీ యువకులు ఓటర్లుగా నమోదు చేసుకుని ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో శ్రీను పిలుపునిచ్చారు. తాసీల్దార్ ఇబ్రహీం ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా ప్రభుత్వ దవాఖానలో సూపరింటెండెంట్ శివరాం ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎలక్షన్ డీటీ అనిత, అధికారులు, వైద్యసిబ్బంది ఉన్నారు.

వెల్దండలో..

వెల్దండ, జనవరి 25 : మండలకేంద్రంలో శనివారం ఓటర్ల దినోత్సవాన్ని తాసీల్దార్ కార్తిక్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి ప్రధాన చౌరస్తా వద్ద మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ మట్టవెంకటయ్యగౌడ్, మోతిలాల్, శ్రీను ఉన్నారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్‌రూరల్, జనవరి 25 : జాతీయ ఓటరు దినత్సోవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంచార్జి ప్రిన్సిపాల్ రమేశ్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో కుర్మయ్య, సోఫీపాషా, కేశవులు, బాలరాజు, శివుడు, మహాదేవుడు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, జనవరి 25 : మండలకేంద్రంలో శనివారం జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు, వివిధ ప్రభుత్వ కార్యాలయ సిబ్బంది ప్రతిజ్ఞ కార్యక్రమం చేపట్టారు. అనంతరం వాహన ర్యాలీ నిర్వహించారు.

అచ్చంపేటలో..

అచ్చంపేట టౌన్, జనవరి 25 : పట్టణంలో జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పట్టణ పురవీధుల గూండా ఓటరుకార్డుపై నినాదాలతో ర్యాలీలు నిర్వహించారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, జనవరి 25 : మండలంలో శనివారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో ర్యాలీ,ప్రతిజ్ఞ నిర్వహించారు. విద్యార్థులు ప్లకార్డులను చేతిలో పట్టుకొని ఓటుహక్కు విశిష్టతను వివరిస్తూ నినాదాలు చేశారు. మండల కేంద్రంలో ఎంపీడీవో లక్ష్మీదేవి, తాసీల్దార్ రామకృష్ణయ్య ఎంఈవో సత్యనారాయణశెట్టి మాట్లాడారు. కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి

లింగాల, జనవరి 25 : యువత ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని తాసీల్దార్ పాండూనాయక్ అన్నారు. ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని కస్తూర్బా బాలికల విద్యాలయం, ఎస్సీ గురుకుల పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులచే ప్రధాన వీధులగూండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ కూడలిలో మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు.

కోడేరులో..

కోడేరు జనవరి 25 : మండలంలోని ఘనంగా జాతీయఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలో శనివారం వివిధ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రావణ్‌కుమార్, తాసీల్దార్ విజయ్‌కుమార్, డిప్యూటీ తాసీల్దార్ జయలక్ష్మి, ప్రిన్సిపాల్ పద్మావతమ్మ పాల్గొన్నారు.

బిజినేపల్లిలో..

బిజినేపల్లి, నవంబర్ 25 : యువత ఓటుహక్కును వినియోగించుకోవాలని తాసీల్దార్ శ్రీరాములు అన్నారు. శనివారం మండలకేంద్రంలో ఓటరు దినోత్సవాన్ని నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంఈవో రఘునందన్ శర్మ, భగవంతు ఉన్నారు.

తాడూరులో..

తాడూరు, జనవరి 25 : మండల కేంద్రంలో ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కూడళ్లలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయులు, డిప్యూటీ తాసీల్దార్ మహ్మద్ అలీ, ఎంపీవో బ్రహ్మాచారి, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి పట్టణంలోని ర్యాలీలో పాల్గొన్న ఆర్డీవో, తాసీల్దార్

కొల్లాపూర్‌లో ర్యాలీ పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు

గణతంత్ర వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

గణతంత్ర వేడుకల సందర్భంగా పరేడ్‌లో మార్చ్‌ఫాస్ట్ ట్రయల్ చేస్తున్న దృశ్యం

- జెండావిష్కరణ చేయనున్న కలెక్టర్ సంతోష్
- ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

నాగర్‌కర్నూల్, జనవరి 25 : ఆదివారం నిర్వహించనున్న గణతంత్ర వేడుకలకు జిల్లా కేంద్రంలోని పోలీస్‌పరేడ్ గ్రౌండ్‌లో అదనపుకలెక్టర్ అమరేందర్ ఆధ్వర్యంలో అన్నిఏర్పాట్లు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను కలెక్టర్, ఎస్పీలు శనివారం పరిశీలించారు. ఉదయం 9గంటలకు కలెక్టర్ బదావత్ సంతోష్ జాతీయ పతాకావిష్కరణ చేయనున్నారు. సభావేదిక, సభాస్థలి ఆవరణలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. గణతంత్ర దినోత్సవానికి వచ్చే వీఐపీలు, అధికారులు, స్వాతంత్ర్య సమరయోధులు, వారి కుటుంబాలు, మీడియా ప్రతినిధులతోపాటు కుర్చీలు, టెంట్లతోపాటు అన్ని సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. పతాకావిష్కరణ అనంతరం సందేశం, పాఠశాల, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి రూరల్, జనవరి 25 : మండలంలోని శనివారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ కార్యాలయాల వద్ద,ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు వేడుకలకు సర్వం సిద్ధం చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయాలు, అంగన్‌వాడీ, పాఠశాలలను త్రివర్ణ పతాకపు రంగు కాగితాలతో అలంకరించారు.

ప్రశాంతంగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

సన్మానం పొందిన మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లతో ఎమ్మెల్యే నారాయణరెడ్డి

- హాజరైన ఎమ్మెల్యే నారాయణరెడ్డి

కల్వకుర్తి, జనవరి 25 : మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం శనివారం మున్సిపల్ సమావేశపు హాల్‌లో చైర్మన్ ఎడ్మసత్యం అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి హాజరయ్యారు. సమావేశంలో పారిశుధ్యం, మంచినీటి సరఫరా, కార్యాలయ నిర్వహణపై పనులు చేయించేందుకు తీర్మాణాలు చేసి ఆమోదించారు. పాలకమండలి పదవీకాలం ముగుస్తుండటంతో మున్సిపల్ చైర్మన్‌తో పాటు కౌన్సిలర్లను సన్మానించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

వెల్దండ, జనవరి 25 : సీఎం సహాయ నిధి పేదలకు వరం అని ఎమ్మెల్యే నారాయణరెడ్డి అన్నారు. శనివారం పెద్దాపూర్ పంచాయతీ తుంకిబండతండాకు చెందిన కిషన్‌నాయక్‌కి మంజూరైన రూ.46వేలు చెక్కును ఎమ్మెల్యే బాధితులకు అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కృష్ణ, ఆంజనేయులు, చంద్రశేఖర్, అనిల్, మహేశ్, నందు, రఘు ఉన్నారు.

ప్రతిగ్రామానికి బీటీరోడ్డు నిర్మాణమే లక్ష్యం

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే వంశీకృష్ణ

చారకొండ, జనవరి 25 : నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. శనివారం మండలకేంద్రం నుంచి రాంపూర్ వరకు రూ.3.50 కోట్లతో నిర్మించే బీటీ రోడ్డుకు శనివారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందరంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో పీసీబీ మెంబర్ బాలాజీసింగ్, బలరాంగౌడ్, వెంకట్‌గౌడ్, జైపాల్ ఉన్నారు.

నిభంధనలు పాటించాలి

అమ్రాబాద్, జనవరి 25 : రహదారి భద్రతా నియమాలను ప్రతిఒక్కరూ పాటించాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. శనివారం రహదారి భద్రతా మాసోత్సవాలు, జాతీయఓటర్ల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో పోలీస్, రెవెన్యూ, జూనియర్ కళాశాల, విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీలో డీఎస్పీ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనాలను నడిపేవారు అతివేగంతో వెళ్లకూడదన్నారు. బైక్‌నడిపే ప్రతిఒక్కరూ హెల్మెట్ ధరించాలన్నారు. కార్యక్రమంలో సీఐ శంకర్‌నాయక్, ఎస్సై రజిత, కళాశాల, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

గణితశాస్త్ర జాతీయస్థాయి వర్క్‌షాప్

సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

బిజినేపల్లి, జనవరి 25 : మండలంలోని పాలెం గ్రామంలో వేంకటేశ్వర డిగ్రీ కళాశాలలో శనివారం జాతీయస్థాయి వర్క్‌షాప్ నిర్వహించి విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాములు మాట్లాడుతూ.. గణితశాస్త్రం పాత్ర ఆవిష్కరణపై వర్క్‌షాప్ నిర్వహించామన్నారు. కార్యక్రమంలో రమేశ్ బాబు, శ్రీనివాసులు, పద్మజ, నాగరాజు, నాగలింగం, స్వప్న తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

రియల్ ఎస్టేట్
★ ప్రజా రియల్ ఎస్టేట్ కల్వకుర్తి టౌన్‌లో ప్లాట్లు మరియు ఇండ్లు అమ్మదలచిన వారు, కొనదలచిన వారు సంప్రదించండి. సెల్: 9059211546.
NT-MBNR

WANTED
★త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327012-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

కోడేరు, జనవరి 25 : కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను పట్టుకొని గాయాలైన ఘటన మండలంలోని నర్సాయపల్లిలో శనివారం చోటు చేసుకున్నది. గ్రామస్థుల కథనం ప్రకారం.. మండలంలోని నర్సాయపల్లికి చెందిన ఎజ్జు కురుమయ్య అనే వ్యక్తి కుటుంబీకులతో గొడవపడి తన పొలంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను పట్టుకున్నాడు. దీంతో విద్యుత్‌షాక్ కొట్టడంతో కాళ్లుచేతులు కాలిపోయినట్లు వారు తెలిపారు. వెంటనే 108 సమాచారం అందించగా చికిత్స కోసం కొల్లాపూర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరీక్షించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉండంతో జిల్లా కేంద్రానికి రెఫర్ చేసినట్లు పర్వతాలు తెలిపారు.

హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం

మాట్లాడుతున్న ఈవో శ్రీనివాసరావు

శ్రీశైలం, జనవరి 25 : హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపించడం అత్యంత ప్రమాదకరమని శ్రీశైలం సీఐ ప్రసాదరావు వాహనదారులను హెచ్చరించారు. జాతీయరోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాలతో శనివారం శ్రీశైల మహాక్షేత్రంలో అవగాహన కార్యక్రమాలు, బైక్ ర్యాలీలు నిర్వహించారు. దేవస్థానం దవాఖాన వద్ద ప్రారంభించిన బైక్ ర్యాలీ అవగాహన కార్యక్రమానికి ఈవో శ్రీనివాసరావు హాజరై బైక్ క్షేత్రమంతా తిరుగుతూ స్థానికులతోపాటు యాత్రికులకు కూడా హెల్మెట్ ధరించడం వలన కలిగే లాభాలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా వాహనచోదకులు నడిపేటప్పుడు కనీస జాగ్రత్తలు కూడా పాటించకపోవడం వల్ల అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా సెల్‌ఫోన్ మాట్లాడుతూ.. మద్యం తాగి నడిపించడం, అవుటర్ రోడ్లపై అతివేగంతో నడిపించి అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ర్యాలీలో పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

బల్మూరు, జనవరి 25 : మండలంలోని గోదల్ గ్రామంలో గని మల్లయ్య అనే వ్యక్తి అనారోగ్యంతో మృతిచెందాడు. శనివారం విషయం తెలుసుకున్న పీజేఆర్ అధినేత జగదీశ్వర్‌రెడ్డి రూ.10వేలు అందజేశారు. ఆయన వెంట ముస్తాక్, రమేశ్, బంగారయ్య తదితరులు ఉన్నారు.

ఖైదీలు మంచి ప్రవర్తనతో మెలగాలి

- జిల్లా జడ్జి రాజేశ్‌బాబు

నాగర్‌కర్నూల్, జనవరి 25 : ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని, అప్పుడే వారి ప్రార్థనను బట్టి ప్రతి సంవత్సరం జనవరి 26, ఆగస్టు 15న విడుదల చేయడం జరుగుతుందని జిల్లా జడ్జిలు రాజేశ్‌బాబు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సబిత అన్నారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఖైదీల హక్కులపై స్థానిక సబ్‌జైల్‌లో అవగాహన సమావేశం నిర్వహించారు. ప్రతి రోజూవారికి వండేఆహార పదార్థాలు లెక్క ప్రకారం ఇవ్వాలని, ఎవరైనా ఖైదీలు ఆర్థికస్థోమత లేక న్యాయవాదిని పెట్టుకోలేని పరిస్థితుల్లో ఉన్నవారు డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ని సంప్రదించి దరఖాస్తు అందజేస్తే మా సంస్థ తరపున ఉచితంగా ప్రభుత్వ న్యాయవాదిని నియమిస్తామన్నారు. ఖైదీలకు వారి ఆరోగ్యాన్ని పరీక్షించడానికి వారానికి ఒకసారి ప్రభుత్వ డాక్టర్‌తో వైద్యపరీక్షలు చేయించి మందులు అందజేస్తామన్నారు. జైలులో ఉన్నప్పుడే కాకుండా జైలు నుంచి విడుదల అయిన తర్వాత సైతం మంచి ప్రవర్తనతో జీవనం సాగించాలని సూచించారు. తిరిగి మళ్లీ నేరం చేసినట్లయితే వారిపై చట్టాలు కఠినంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసులు, చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు మధుసూదన్‌రావు, ఏసీపీ శ్రీరామ్‌ఆర్య, సూపరింటెండెంట్ నాగరాజు, జైలుసిబ్బంది న్యాయశాఖ ఉద్యోగులు కేశవరెడ్డి, బాలరాజు, రాజు, వంశీ, నాగరాజు, స్వప్న పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా జడ్జి రాజేశ్‌బాబు

సంక్షేమ పథకాల అమలుకు నేడు శ్రీకారం

- బిశానిర్దేశం చేసిన కలెక్టర్

నాగర్‌కర్నూల్, జనవరి 25 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఆదివారం నుంచి శ్రీకారం చుట్టడం జరుగుతుందని కలెక్టర్ సంతోష్ తెలిపారు. ప్రతి మండలంలోని ఒక గ్రామాన్ని ఎంచుకొని పథకాల అమలు కార్యక్రమాన్ని ప్రారంభించాలని అధికారులకు సూచించారు.

రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శనివారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ప్రతిష్టాత్మక నాలుగు సంక్షేమ పథకాల అమలు కోసం చేపట్టాల్సిన చర్యల గురించి తెలియజేశారు. వీ.సీ నాగర్‌కర్నూల్ నుంచి కలెక్టర్ సంతోష్‌తోపాటు అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవసహాయంలు తదితరులు పాల్గొన్నారు.

వీసీ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పథకాల అమలు ప్రారంభోత్సవానికి ప్రతి మండలంలో ప్రజాప్రతినిధులను సంప్రదించి వారి సూచన మేరకు ఒక గ్రామం చొప్పున ఎంపిక చేసుకోవాలన్నారు. ఎలాంటి తప్పిదాలు, గందరగోళానికి తావు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజాప్రతినిధులను ముఖ్యఅతిథులుగా ఆహ్వానించాలన్నారు. అనర్హులకు సంక్షేమ పథకాలు అందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి విమర్శలు, ఫిర్యాదులుకు ఆస్కారం లేకుండా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా చూడాలన్నారు.

ఎక్సైజ్ దాడులు.. ఒకరిపై కేసు నమోదు

బెల్లం పానకాన్ని ధ్వంసం చేస్తున్న ఎక్సైజ్ పోలీసులు

కల్వకుర్తి/వెల్దండ, జనవరి 25 : ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో వెల్దండ మండలం కొట్ర తండా, రాచూర్ తండా, కలివిరాల తండా, క్రష్ర్ తండాల్లో కల్వకుర్తి ఎక్సైజ్‌శాఖ మహబూబ్‌నగర్ టాస్క్‌ఫోర్స్ టీంల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం విస్తృతంగా దాడులు నిర్వహించారు. సారా తయారీ, విక్రయ కేంద్రాలపై దాడులు నిర్వహించి 300లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసంచేశారు. 4లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని ఒకరిపై కేసు నమోదు చేసినట్లు సీఐ వెంకట్‌రెడ్డి చెప్పారు. ఫిబ్రవరి 15 వరకు నిర్వహించే స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ఎక్సైజ్ నేరచరిత్ర కలిగిన వారిని బైండోవర్ చేస్తున్నామని, ఉల్లంఘించిన వారికి లక్ష జరిమాన విధిస్తున్నామని, జరిమాన చెల్లించని పక్షంలో ఒక సంవత్సరం జైలుశిక్ష విధిస్తామని సీఐ చెప్పారు. దాడుల్లో డీటీఎఫ్ మహబూబ్‌నగర్ సీఐ కవితారెడ్డి, సిబ్బంది మహేశ్, ప్రశాంత్, మాధవి, కృష్ణయ్య, ఎలియా పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శ

తాడూరు, జనవరి 25 : మండలంలోని చెర్లతిర్మలాపూర్ గ్రామంలో శంకర్, శాంతమ్మ దంపతుల కుమారుడు నాని ప్రమాదవశాత్తు శుక్రవారం ఫిడ్స్ రావడంతో పొలంలోనే పడిపోయి మృతి చెందాడు. దీంతో సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి చెర్లతిర్మలాపూర్ గ్రామానికి వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం నాని తల్లిదండ్రులను ఓదార్చారు.

తృటిలో తప్పిన ప్రమాదం

ఉప్పునుంతల, జనవరి 25 : కారు టైరుపగిలి బోల్తాపడిన ఘటన మండలంలో చోటు చేసుకున్నది. మండల కేంద్రానికి చెందిన రామకృష్ణ శనివారం పని నిమిత్తం కారులో అచ్చంపేటకు వెళ్లి తిరుగు ప్రయాణంలో ఉప్పునుంతలకు వస్తుండగా మార్గమధ్యలో దేవదారికుంట సమీపంలో ప్రయాణం చేస్తున్న కారు బోల్తా పడింది. ప్రమాదంలో ఎలాంటి అపాయం లేకుండా సురక్షితంగా బయటపడ్డాడు. కారు టైరు పగిలిపోవడంతో రోడ్డుప్రక్కన ఉన్న పొలంలో పల్టీ కొట్టింది.

విద్యార్థినికి ఆర్థికసాయం

కల్వకుర్తి, జనవరి 25 : పట్టణంలో పేదవిద్యార్థిని జాన్‌జాన్సన్‌కు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.20వేల ఆర్థికసాయం అందజేశారు. ఎయిర్‌ఫోర్స్‌లో విద్యనభ్యసించాలున్నా ఆర్థికపరిస్థితి సహకరించకలేదు. దీంతో ఉప్పల వెంకటేశ్‌ను ఆశ్రయించడంతో రూ.20వేలు అందజేశారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

అమ్రాబాద్, జనవరి 25 : మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే వంశీకృష్ణ శనివారం భూమి పూజ నిర్వహించారు. అదేవిధంగా కళాశాలను తనిఖీచేసి కళాశాల పరిసరాలను పరిశీలించి తరగతి గదులు, రికార్డులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు.

ఇప్పలపల్లిలో నాలుగు పథకాల అమలు

తిమ్మాజిపేట,జనవరి 25 ః ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నాడు అమలు చేయనున్న నాలుగు పథకాల కోసం మండలంలో మొదటగా ఇప్పలపల్లి గ్రామాన్ని ఎంపిక చేశారు.ఆధివారం గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయభరోసా, రైతుభరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి లబ్ధిదారులకు అందిచనున్నట్లు ఎంపీడీవో లక్ష్మిదేవీ తెలిపారు. గ్రామంలో ఆత్మీయభరో సా 31మది, రైతుభరోసా 2894.23 ఎకరాలు, రేషన్‌కార్డులు 109 మంది, ఇందిరమ్మఇండ్లు 129మందిని లబ్ధిదారులుగా ఎంపిక చేశారు.

కుష్టువ్యాధిపై ప్రజలకు అవగాహన అవసరం

సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో స్వరాజ్యలక్ష్మి

నాగర్‌కర్నూల్, జనవరి 25 : కుష్టువ్యాధిపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, వ్యాధి లక్షణాలు తొలిదశలోనే గుర్తించి నివారణ చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ స్వరాజ్యలక్ష్మి సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని వైద్యాధికారులకు, నోడల్ పర్సన్లకు ప్రత్యేకంగా సూచించారు. జనవరి 30న గాంధీ వర్ధంతిన కుష్టు వ్యాధి వ్యతిరేక దినంగా పాటిస్తామని, అదేరోజు జిల్లాలోని గ్రామాల్లో నిర్వహించే గ్రామసభల్లో ప్రజాప్రతినిధులను, ప్రజలను, యువతను సమీకరించి కుష్టువ్యాధి లక్షణాలు, చికిత్స గురించి చర్చించి అందరితో ప్రతిజ్ఞ చేయించాలని వైద్యాధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఉప వైద్యాధికారి వెంకటదాసు, డాక్టర్లు తారాసంగ్, రాజశేఖర్, రవికుమార్‌నాయక్, డీపీవో రేణయ్య, డిప్యూటీ పారామెడికల్ అధికారులు సుకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆచార్య శివారెడ్డికి సన్మానం

ఎల్లూరి శివారెడ్డికి సన్మానం చేసిన కొల్లాపూర్ కవులు

కొల్లాపూర్ రూరల్, జనవరి 25 : మాజీ ఉపకులపతి ఆచార్య ఎల్లూరి శివారెడ్డి రచించిన ''మనసు పూచిన పూలు'' పుస్తకావిష్కరణ సభ హైదరాబాద్ సరస్వతి పరిషత్ హాల్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగుభారతి సాహితి సంస్థ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌శర్మ మాట్లాడారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో రీడర్‌గా ప్రొఫెసర